క్లుప్తంగా

ట్రాక్టర్లు సీజ్



జనగామ : పాలకుర్తి మండలం నుంచి అక్ర మంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి నట్లు మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ రామమూర్తి, అసిస్టెంట్ జియాలజిస్ట్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇసుక, మట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి, జరిమానా విధించినట్లు చెప్పారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



లింగాలఘణపురం : మండలంలోని వనపర్తి నుంచి మర్రితండాకు వెళ్లే రోడ్డుపై ఆరు నెలల క్రితం కంకర పరిచి వదిలేశారని, దీంతో తం డావాసులతో పాటు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నా రని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు ధరావత్ రవినాయక్ తెలిపారు. శుక్రవారం తండా రోడ్డును పరిశీలించి వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు జాటోత్ నర్సింహ్మా, బానోత్ నరేందర్, శంకర్, చంద్ర, ప్రకాశ్, రవీందర్, సురేందర్ ఉన్నారు.

స్వయంపాలన దినోత్సవం



జఫర్‌గఢ్ : మండలంలోని కూనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపా లన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులతో పాఠాలు బోధించారు. ప్రతిభను చూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహు మతులు అందజేసి అభినందించారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మం డల నోడల్ ఆఫీసర్ ఎండి ఫర్వేజ్ మాట్లా డారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



జనగామ రూరల్ : గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయం తి సందర్భంగా ' చలో సేవాగఢ్' వాల్ పోస్ట ర్‌ను వారు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి కొర్ర రంగ్యా, లావుడ్య అనిల్, రవి, అశోక్, ప్రకాశ్, నవీన్, ప్రశాంత్, రాజేందర్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అభినందన



జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థు లు రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కొం డ రవి శుక్రవారం తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఇనుగాల ఇంద్రసేనారెడ్డి, జెడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మల్లేష్, క్రీడాదాత చాడ ప్రవీణ్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థికసాయం



చిల్పూరు : మండలంలోని నష్కల్‌కు చెందిన కట్బోజు రాజు కూతురు(2) అనారోగ్యంతో మృ తి చెందింది. కాగా గ్రామానికి చెందిన పలువురు ఆర్థిక సాయంగా రూ.17 వేల నగ దును శుక్రవారం అందజేశారు. ఎంపీటీసీ శిరీషసురేష్ రూ. 2వేలు, యువచైతన్య యూత్ రూ.10వేలు, ఎల్ఐసీ నుంచి రూ.5 వేల నగదు అందజేశారు.

సీఐని కలిసిన నాయకులు

చిల్పూరు : పోలీసులకు ప్రజా ప్రతినిధుల సహకారం అవసరమని రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన నాయకులు శుక్ర వారం సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌యాదవ్‌ను ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య ఆధ్వర్యంలో కలిసి పూలబొకే అంద జేశారు.

సీఐ రఘుపతిని కలిసిన ఎర్రమల్ల సుధాకర్

జనగామ : జనగామ సీఐగా బాధ్యతలు చేప ట్టిన ఎల్.రఘుపతిరెడ్డిని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

పనుల్లో జాప్యాన్ని సహించేది లేదు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- అధికారుల నిర్లక్ష్యంతో అందని సాగునీరు
- అధికారులు, కాంట్రాక్టర్ల వెంటపడి పనులు చేయిస్తా..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్ / రఘునాథపల్లి / లింగాలఘ ణపురం : దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని రిజర్వా యర్ల ప్రధాన కాల్వలు, ఉపకాల్వల పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదని, ఇకపై అధికారులు, కాంట్రాక్టర్ల వెంట పడి పనులు చేయిస్తానని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘన్‌పూర్ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ నుంచి మండలంలోని విశ్వనాథపురం, తానేదార్‌పల్లి, బోయినిగూడెం, కోమటిగూడెం కాల్వలతో పాటు రఘునాథపల్లి, లింగాలఘనపురం మండలాల్లోని కాల్వలను ఆయన శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారుల తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు ఆయా కాల్వల వద్ద రైతుల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ నుంచి లింగాలఘన పురం మండలం నవాబుపేట రిజర్వాయర్ వరకు కాల్వల పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు. కాం ట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పంట పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పను లు అసంపూర్తిగా ఉన్నాయని, షట్టర్లు ఏర్పాటు చేయలేదని, తూముల వద్ద హెడ్ రెగ్యులరేటర్లు పెట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందిం చి వివిధ ప్రాజెక్టుల క్రింద ఉన్న కాల్వలను మరమ్మ తులు చేయించాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు కాల్వలు, ఉపకాల్వలను పరిశీలించాలని, రిజర్వాయర్ల కట్టలపై చెట్లను తొల గించి పర్యాటక కేంద్రంగా చేయాలని, షట్టర్లు, హెడ్ రెగ్యులరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వాయర్ల కాల్వలు, ఉప కాల్వల పనులపై అసెంబ్లీ సమావేశాల అనంతరం అధికారులతో జిల్లా కేంద్రంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తా నని, పనులు పూర్తై రైతులకు సాగునీరు అందించేవ రకు విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బెలిదె వెంకన్న, ఎం పీపీ కందుల రేఖ, జిల్లా నాయకులు బూర్ల శంకర్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, గుర్రం రాజు, బెల్లపు వెంకటస్వామి, నాయకులు రాంబాబు, తోట సత్యం, కొంతం శ్రీను, తెల్లాకుల రామక్రిష్ణ, జీడి ప్రసాద్, ఎ.కిషన్‌రాజు, జీడి రమేష్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మార్పును పట్టించుకోవడం లేదు

స్టేషన్‌ఘన్‌పూర్ : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీ మార్పును ప్రజలే పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అనం తరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే వార్తలపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. రాజయ్య పార్టీ మార్పు ముందే ఊహించిందేనని, ఆలస్యమైందన్నారు.

పల్లెలను శుభ్రంగా ఉంచుకోవాలి

- డీఎల్‌పీఓ పార్థసారథి



నిల్వ నీటిని పారబోయిస్తున్న పార్థసారథి

బచ్చన్నపేట : గ్రామస్తులంతా ఆరోగ్యంగా ఉండా లంటే పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీఓ పార్థసారథి అన్నారు. శుక్రవారం మండ లంలోని కొడవటూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య పను లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. అలాగే వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పాత కుండ లు, డ్రమ్ములలో నీరు నిల్వ లేకుండా చూడాలని వాటిలో ఈగలు, దోమలు ఆవాసాలను ఏర్పాటు చేసుకుంటాయన్నారు. కార్యక్రమంలో స్పెష లాఫీసర్ ఖాసీం, పంచాయతీ కార్యదర్శి రూపాచై తన్య, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, వీఓఏ గంగం వాణి పలువురు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా బోరుబావి తవ్వకం

స్టేషన్‌ఘన్‌పూర్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవ రణలోనే కాంట్రాక్టర్ అధికారులతో కుమ్మక్కై నిబం ధనలకు విరుద్ధంగా బోర్ బావి వేసిన సంఘటన శుక్రవారం జరిగింది. ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా బోరు బావి తవ్వాలంటే ముందుగా జియాలజిస్టు రిపోర్టు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవర ణలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పక్కనే శుక్ర వారం బోరు వేశారు. దాదాపు 400 ఫీట్లకు పైగా వేసినా చుక్క నీరు పడలేదు. దాంతో ఇష్టారాజ్యం గా కాంట్రాక్టర్ బోరు వేసి ప్రజాధనాన్ని వృధా చేస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ శ్రీధర్‌స్వామిని వివరణ కోరగా బోరు విషయమై ఎలాంటి సమాచారం లేదన్నారు. ఆర్‌డ బ్ల్యుఎస్ ఏఈ రజితను వివరణ కోరగా జియాల జిస్టు రిపోర్టు లేదని స్పష్టంచేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొడకండ్ల : సమాజంలో సైబర్ నేరాలతో అప్రమ త్తంగా ఉండాలని ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని టీఎస్‌ఆ ర్‌జేసీ బాలికల గురుకులం పాఠశాలలో ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ. మొబైల్ అప్లికేషన్స్ ద్వారా వచ్చే ఓటీపీలను షేర్ చేయొద్దని, వ్యక్తిగత సమాచారం అపరిచితులకు చెప్పకూడదని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలతో మోసపో కుండా పోలీసుల సహాయం పొందాలని సూచిం చారు. ఎఎస్సై రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి

పాలకుర్తి టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌ను గెలిపించడానికి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సమావేశంలో రాపాక సత్యనారాయణ, నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కుమారస్వామి, చక్రాల రఘు, మల్లారెడ్డి, రాఘవ రావు, మాజీ ఎంపీపీలు ముఖ్య నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

పాలకుర్తి : నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిది ద్దుతున్న విద్యాసంస్థల బాధ్యతలు ఎంతో ఉన్నత మైనవని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో కార్మిల్ విద్యాలయంలో జరిగిన చిల్డ్రన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ రెడ్డి మాట్లాడారు.

మహిళలకు చీరల పంపిణీ

దేవరుప్పుల : మేడారం సమ్మక్క-సారలమ్మ జాత రను పురస్కరించుకొని హనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పాలకుర్తి నియో జకవర్గంలోని మహిళలకు ,యువతులకు ఉత్సవ కానుకగా ఇంటింటా చీరలను కాంగ్రెస్ శ్రేణులు పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం కడవెం డి, సీతారాంపురం, ధర్మగడ్డ, కామారెడ్డిగూడెం, సీత్యాతండా, మాధాపురం, పెద్దమడూరు, చిన్నమ డూరు గ్రామాల్లో మహిళలకు కాంగ్రెస్ నాయకులు చీరలను పంపిణీ చేశారు.

స్మారక వనంగా ప్రకటించాలి

పాలకుర్తి టౌన్ : కుల దురంకార హత్యకు బలైన సుశ్రుత, దేవన్ష్‌ల సమాధి స్థలాన్ని స్మారక స్మృతి వనంగా ప్రకటించాలని వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్ర వారం మండలంలోని గూడూరులో సుశ్రుత, దేవ ర్ష్‌ల వర్థంతి సందర్భంగా వారి సమాధులకు నివాళులర్పించారు. అనంతరం సంతాప సభలో శ్రీనివాస్ మాట్లాడారు. కుటుంబ గుర్తింపు కాదు, కుల గుర్తింపుతోనే ఈ హత్య జరిగిందన్నారు. కుల అహంకారంతోనే హత్యలు జరుతున్నాయని, తెలం గాణలో వరుసతో 100పైగా హత్యలు జరిగాయని, వీటిలో నేర, న్యాయ విచారణ పూర్తై శిక్షపడింది కేవ లం సుశ్రుత, దేవన్ష్‌ల కేసు అన్నారు. సమావేశం లో బండారి లక్ష్మయ్య, సావిత్రిబాయి పూలే మహిళ సంఘం అధ్యక్షురాలు గన్నారపు సరోజన, గుమ్మడి రాజు సాంబయ్య, చక్రవర్తి, అశోక్, సైదమ్మ, చైతన్య భారతి, మోహనకృష్ణ, మొగిలి, చైతన్య భారతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

బచ్చన్నపేట : మండలంలోని దబ్బగుంటపల్లి, రామచంద్రాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ లను శుక్రవారం ఎన్నుకున్నట్లు మండల సమ న్వయ కమిటీ కోఆర్డినేటర్ అల్వాల ఎల్లయ్య తెలిపారు. అధ్యక్షుడిగా రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నర్మెట అంజనేయులు, ఉపాధ్యక్షులుగా నీల శ్రీనివాస్, మోకు నరేందర్‌రెడ్డి, చీర భిక్షపతి ప్రధాన కార్యద ర్శిగా నర్సింహులు, వేములవాడ చంద్రమౌళి, యూత్ అధ్యక్షుడిగా నరేష్, అజయ్, మహిళా అధ్య క్షురాలిగా నల్లగొని కవిత, స్వాతి, కమిటీ సభ్యు లను ఎన్నుకున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల్లో సీనియర్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వా లని మండలంలోని దబ్బగుంటపల్లికి చెందిన సీనియర్ నాయకుడు రాపాక కనుకయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. నూతన కమిటీ లను వేసే సమయంలో సీనియర్ నాయకులకు ముందస్తు సమాచారం అందించాలని, కనీసం జిల్లా కమిటీలో అయినా సముచిత స్థానం కల్పిం చాలని ఆయన అన్నారు.

రేపటినుంచి దర్గా ఉత్సవాలు



హజ్రత్ సయ్యద్ బురాహనుద్దీన్‌షా దర్గా

రఘునాథపల్లి : ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మండలంలోని గోవర్ధనగిరి హజ్రత్ సయ్యద్ బురాహనుద్దీన్‌షా దర్గా ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వ హించే ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు మం డలాల నుంచి వందలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో అందుకు తగిన ఏర్పాట్లు చేపట్టారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే, రాజయ్య, హంషాత్ ఫౌండేషన్ చైర్మన్ యాకుబ్‌పాషాలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తు లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని ఆయన కోరారు.

'మూడోసారీ మోదీ సర్కారు'



నర్మెట: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న అంజిరెడ్డి

నర్మెట : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి మూడోసారీ మోదీ ప్రధానమం త్రి కావడం ఖాయమని బీజేపీ మండల శాఖ అధ్య క్షుడు ధరావత్ రాజు అన్నారు. గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరప త్రాలను, వికసిత్ భారత్ క్యాలెండర్‌ను శుక్రవారం ఇంటింటికి పంపిణీ చేశారు. భారత్‌ను అగ్ర రాజ్యాల సరసన నిలిపిన ఘనత ప్రధాని మోదీ సర్కార్‌దేనని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్య క్షుడు కొన్నె రాజు, నాయకులు, కార్యకర్తలు, మహి ళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు వివరించాలని ఆపార్టీ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అన్నారు. బీజేపీ చేపట్టిన గావ్ చలో అభియాన్‌లో భాగంగా శుక్రవారం మండలం లోని ఇప్పగూడెంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా పార్టీ బూత్ అధ్యక్షులతో సమావేశమై.. కాంగ్రెస్, బీఆర్ఎస్ చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రజల కష్టాలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రస్తుతం రైతులకు సాగునీరు అందిస్తామని కాల ్వల వెంట తిరగడం హాస్యాస్పదమన్నారు. నాయ కులు లక్ష్మీనర్సయ్య, రాజ్‌కుమార్, కృష్ణమూర్తి, రమేష్, సుధాకర్, సత్యం, వెంకటరమణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'ఆన్‌లైన్' వేగవంతం చేయాలి



నర్మెట: వెల్దండలో అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



తరిగొప్పుల: నమోదును పరిశీలిస్తున్న ఆర్డీఓ



బచ్చన్నపేట: వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

బచ్చన్నపేట/నర్మెట : ప్రజా పాలన దరఖాస్తులో తప్పులను త్వరగా సవరించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ (రె వెన్యూ) అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండ లంలోని కొడవటూర్, నర్మెట మండలకేంద్రంతో పాటు కన్నెబోయినగూడెం, వెల్దండలలో పర్యటిం చి పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. అనం తరం అధికారులకు పలు సూచనలు చేశారు. విధు లపట్ల సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని త్వరితగతిన నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులలో గ్యాస్ సబ్సిడీ కోసం చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి పూర్తి వివరాలను సేకరించి ఆన్‌లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్లు, తహ సీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ స్పెషలాఫీసర్లు, పం చాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేయాలి

జఫర్‌గఢ్ : ప్రజాపాలన గ్యాస్ కనెక్షన్ ఆన్‌లైన్ డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ అం జనేయులు కోరారు. మండలంలో తిడుగు, సాగరం, తిమ్మాపూర్, షాపల్లి, జఫర్‌గఢ్, హిమ్మత్ నగర్, సూరారం, తమ్మడపల్లి(జి), ఓబులాపూర్ తదితర గ్రామాల్లో నమోదు ప్రక్రియను శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

వంటగ్యాస్ వివరాల నమోదు

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించేందుకు అధికారులు వివ రాల నమోదు ప్రక్రియను చేపట్టారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో అధికారులు, పంచాయతీ కార్యద ర్శులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గ్యాస్ కనెక్షన్ల వివ రాలను నమోదు చేశారు. కార్యక్రమంలో తహ సీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణ, మండల స్పెషలాఫీసర్ ఇస్మాయిల్, వినోద్‌కు మార్, అనిల్‌రాజ్, రాజ్‌కుమార్ అన్ని గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

తప్పులు సవరించి త్వరగా నమోదు చేయండి : ఆర్డీఓ మురళీకృష్ణ

నర్మెట/తరిగొప్పుల : వంటగ్యాస్ వినియోగ దారుల ఆన్‌లైన్ ప్రక్రియ తప్పులు లేకుండా త్వరగా నమోదు చేయాలని జనగామ ఆర్డీఓ ముర ళీకృష్ణ తెలిపారు. నర్మెట మండలకేంద్రంలో ప్రత్యేక యాప్ ద్వారా సిబ్బంది నిర్వహిస్తున్న ప్రక్రియను శుక్రవారం అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట హౌజింగ్ ఈఈ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రావు, కార్యద ర్శి కందకట్ల శ్రీధర్, బిల్ కలెక్టర్ చిర్ర వెంకట్ రెడ్డి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, వీఓఏలు తదితరు లు ఉన్నారు. అలాగే తరిగొప్పుల మండలకేంద్రం తో పాటు బొత్తలపర్రె, బొంతగట్టునాగారంలో శుక్ర వారం పర్యటించిన ఆయన మహలక్ష్మి పథకం లబ్ధిదారులు వివరాల సేకరణ ప్రక్రియను పరిశీలిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, ఎంపీ డీఓ దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ ఆగా మిస్బా ఆలాం,గి ర్దావర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి సహకరించండి



ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

దేవరుప్పుల : గృహ జ్యోతి పథకం కోసం అర్హులైన విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరిం చాలని ఆ శాఖ ఇంజనీర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా గృహ జ్యోతి పథకం కోసం కావాల్సిన సమాచారాన్ని బిల్లింగ్ సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుం టున్నారు. అర్హులైన వినియోగదారులు ఆయా గ్రామాల్లోని విద్యుత్ సిబ్బందికి సహకరించి ఉచిత కరెంటు పథకం పొందాలన్నారు.

ఉపాధిహామీ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



కొడకండ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపా ధిహామీ పథకం పనుల కోసం కూలీలు దరఖాస్తు చేసు కోవాలని ఏపీఓ నరిగే కుమారస్వామి కోరారు. శుక్ర వారం పాకాల గ్రామ ఎస్సీ శ్మశాన వాటికలో జంగల్ క్లియరెన్స్ పనులను సందర్శించి మస్టర్‌లను పరిశీలిం చారు. బయ్యన్న, ఎఫ్ఏ సాలయ్య పాల్గొన్నారు.

ఎంఈఓపై శాఖాపరమైన చర్యలు

లింగాలఘణపురం : మండలంలోని నెల్లుట్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుమారస్వామి సెలవుల మంజూరులో అవకతవకలకు పాల్పడిన మండల విద్యాధికారి చంద్రారెడ్డిపై ఆర్‌జేడీ శాఖాపరమైన చర్య లు తీసుకోవడం జరిగిందని డీటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చొక్కయ్య, ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా బోనాలు

బచ్చన్నపేట : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో శుక్ర వారం ముదిరాజ్‌లు పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు చేశారు. అలాగే పలువురు కులస్తులు తమ తమ కుల దైవాలకు బోనాలతో పూజలు చేశారు. నేడు(శనివారం

సంక్షిప్త సమాచారం

) ఊరంతా దుర్గామాతకు బోనాలు, ఆదివారం తమ వ్యవసాయ బావుల వద్దకు వన భోజనాలకు వెళ్తారని మాజీ సర్పంచ్ పంజాల తారశ్రీధర్‌గౌడ్ తెలిపారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేటలో సైడ్ డ్రెయి నేజీ నిర్మాణ పనులను జెడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడారు. జెడ్పీటీసీ నిధుల ద్వారా సైడ్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.4 లక్షల నిధులు మం జూరు కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సారంగపాణి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభినందనీయం

జఫర్‌గఢ్ : ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రం తరపున ప్రత్యేక న్యాయవాదిని నియమించడం అభినందనీయమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రడపాక డానియల్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకు మాదిగలు, మాదిగ ఉపకులాలు, ప్రజాస్వామిక వాదుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. దాట్ల అశోక్, ఎంపీటీసీ రజిత భాష, ఇల్లందుల బాబు, రాజేందర్, వెంకటయ్య, అశోక్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

తరిగొప్పుల : భవన నిర్మాణ కార్మిక సంఘం అంకు షాపూర్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా పైసా ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడి గా అజ్మీరా సంపత్, కార్యదర్శిగా బోయిని మల్లేష్ ఎన్నికయ్యారు. పందిళ్ల వెంకటచారి, పోగుల వీరయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న హర్షణీయం

జనగామ : తెలంగాణ ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించడం హర్షణీయమని టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి అన్నారు.

భోజనం మెనూలో నాణ్యత పాటించాలి

పాలకుర్తి : మండలంలోని విద్యాలయాల్లో మెనూ ప్రకారం భోజనంలో నాణ్యత పాటించాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయా న్ని శుక్రవారం తనిఖీ చేశారు.

తాటిచెట్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

రఘునాథపల్లి : మండలంలోని శ్రీమన్నారాయణపు రంలో తాటిచెట్లను కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులతో కలిసి వెంకట మ ల్లయ్యగౌడ్ శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావుకు ఫిర్యాదు చేశారు. మాచర్ల యాదగిరి, గంగాపురం మహేందర్, నాయకులు సోమయ్య, రాములు, నరసింహులు, సురేష్, వెంకన్న, వేణు బాబు, కరుణాకర్, శ్రీనివాస్, జగదీష్, రామ్మూర్తి, శేఖర్, రవి, సత్యనారాయణ, రాజు, రమేష్, అరుణ్, రణదీర్ పాల్గొన్నారు.

నియామకం

దేవరుప్పుల : ఎన్ఎస్‌యూ పాలకుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ధర్మాపురం గ్రామానికి చెందిన జాటోత్ తరుణ్‌ను నియమించినట్లు ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా సోమయ్యగౌడ్

కొడకండ్ల : గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నర్సింగాపురం గ్రామానికి చెందిన దం డెంపల్లి సోమయ్యగౌడ్‌ను నియమించారు. రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లుగౌడ్, కమ్మగాని పరమేశ్వర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ లు సోమయ్యకు నియామక పత్రాన్ని అందించారు.